క్లుప్తంగా

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్



నెల్లికుదురు: మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన నలమాస అశోక్‌ను కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసి ప్రకటించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మంగళవారం తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగేష్



గార్ల: యూత్ కాంగ్రెస్ గార్ల మండల అధ్యక్షుడిగా గోసు నాగేష్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.

సౌండ్ బాక్స్ వితరణ

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి కురవికి చెందిన శ్రీసాయి ఫర్టిలైజర్స్ షాప్ యజమాని నూతక్కి రఘుపతి దంపతులు రూ.70వేల విలువైన మైక్ సెట్, ఇతర మైక్ సెట్ సామాగ్రిని, అలాగే హైదరాబాద్‌కు చెందిన దామెర సైదులు–శ్రీలతలు రూ.22వేల విలువైన సౌండ్ బాక్స్‌లను ఆలయానికి బహూకరించినట్లు ఆలయ ఈఓ సత్యనారాయణ తెలిపారు. కాగా కురవికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ తుకారంనాయక్‌లక్ష్మీ దంపతులు అన్నదానానికి రూ.10,116 సమర్పించారు.

వైద్య విద్యార్థినికి సన్మానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు తండా సదానందం కుమార్తె డాక్టర్ తండా తరుణి ప్రియ ఇటీవల ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని వైద్య పీజీ కోర్సులో ఎండీలో సీటు సాధించిన నేపథ్యంలో మా అసోసియేషన్, హైదరాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, ప్రజాప్రతినిధులు మంగళవారం సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు సహకరించాలి

మరిపెడ రూరల్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బీఆర్ఎస్ నాయకులందరిని కలుపుకొనిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్యే మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డిని మంగళవారం రెండోసారి మర్యాదపూర్వకంగా కలిశాడు. బీఆర్ఎస్ గెలుపునకు సహకరించాలని ఎమ్మెల్యే నరేష్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, పురుషోత్తమయగూడెం సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

దంతాలపల్లి: పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం జరిగింది. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన రాచకొండ రాములు(46) కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబీకులను ఇష్టానుసారంగా దూషిస్తున్నాడు. ఈ విషయంపై భార్య స్వరూప పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో ఈనెల 17న మద్యం తాగాడు. వరంగల్ లోని ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

కనుల పండువగా దసరా వేడుకలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని గోపాలపురంలో విజయదశమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా శ్రీ పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించి ఆనంతరం దసరా వేడుకల సందర్భంగా ఆలయ చైర్మన్ గుండెల రాజు సొరకాయను నరికాడు. తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గూడూరు: మండల కేంద్రంలోని రాంలీలా మైదానం (వారాంతపు సంత) ప్రదేశంలో గ్రామ పంచాయతీ, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలు అత్యంత వైభవంగా కనుల పండువలా జరిగాయి. మేళతాళాల నడుమ శ్రీలక్ష్మీ నారాయణస్వామి అశ్వవాహనంపై రాంలీలా మైదానం చేరుకొన్నాడు. వేడుకలకు సుమారు 10వేలకు పైగా ప్రజలు హాజరై తిలకించారు. సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్‌తో నరేష్‌శాస్త్రి జమ్మిపూజ జరిపించారు. రావణాసురుడి ప్రతిమను సర్పంచ్, గ్రామపెద్ద డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా టపాసులు పేల్చి దహనం చేశారు. సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ ఫణిధర్, ఎస్సైలు రాణాప్రతాప్, వంశీకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల వ్యాప్తంగా సోమవారం దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ.. చెడుపై మంచి గెలుపునకు ప్రతీకగా రావణ దహనం జరుపుతారని పేర్కొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సాయంత్రం వేళ జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలపిట్ట దర్శనం కోసం గ్రామ శివారుకు తరలివెళ్లారు. ఉగ్గంపల్లిలో కుటుంబ సభ్యులతో కలసి మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

నర్సింహులపేట: మండలంలో దసరా సందర్భంగా రావణవధను నిర్వహించారు. పోలీసులు ఎలాంటి ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



మహబూబాబాద్ రూరల్: జమ్మిచెట్టుకు పూజలు నిర్వహిస్తున్న బ్రహ్మశ్రీ నర్సింహమూర్తి

డోర్నకల్: మండలంలో దసరా ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయాల్లో షమీ పూజ నిర్వహించారు. ఉయ్యాలవాడలో రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించారు.

మరిపెడ: మరిపెడలో స్థానిక రామాలయంలోని జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కురవి: మండల కేంద్రంతోపాటు సీరోలు మండలంలో విజయదశమిని పురస్కరించుకుని దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గార్ల: మండలంలో తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు చిదంబరం షమీ పూజ నిర్వహించి, భక్తులకు జమ్మి ఆకును పంచారు. అనంతరం పాలపిట్టను తిలకించారు. సర్పంచ్ బన్సీలాల్, ఉపసర్పంచ్ మహేశ్వరరావు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలో మునిగలవీడు, నెల్లికుదురు గ్రామాలల్లో రావణసుర వధ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు.

దంతాలపల్లి: మండలంలో గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజలు నిర్వహించి బాణసంచాకాల్చుతూ.. రావణసుర వధ చేశారు.

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో దసరా పండుగ వేడుకలు, రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేసముద్రంస్టేషన్‌లో నిర్వహించిన దసరా వేడుకలకు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరయ్యారు. కేసముద్రంస్టేషన్, కోమటిపల్లి గ్రామాల్లో రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



మరిపెడ: జమ్మి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న స్థానికులు



మహబూబాబాద్ రూరల్: సోరకాయను నరుకుతున్న ఆలయ చైర్మన్ గుండెల రాజు



గూడూరు: పీఎస్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న పోలీసులు



కేసముద్రం: వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు



గూడూరులో దహనమవుతున్న దశకంఠుడు



డోర్నకల్ శివాలయంలో రావణవధ

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అభయహస్తం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అభయహస్తంగా ఉంటుందని నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని సోమ్లా తండా గ్రామంలో సోమవారం ప్రచార రథం పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుడు దేవరం ప్రకాష్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, మండల అధ్యక్షుడు మిట్టకంటి రామ్ రెడ్డి, మంగ్యా నాయక్, ఉమామురళీనాయక్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎంపీటీసీ భూక్య రామచందర్, సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ పాల్గొన్నారు.

ముగిసిన క్రీడోత్సవాలు

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. సర్పంచ్ దిగజర్ల శ్వేతముఖేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రథమ బహుమతిగా రూ.5 వేలు నగదు, ద్వితీయ రూ.3వేలు నగదుతోపాటు షీల్డ్‌లు అందించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.2లక్షల విరాళం



భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన యశోదమ్మ రూ.2 లక్షలు మంగళవారం విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా ఆమెకు ఆలయ ఈఓ రమాదేవి రశీదు ఇవ్వగా, దాత కుటుంబీకులు స్వామిని దర్శించుకున్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

మరిపెడ: అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆదరించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి రెడ్యానాయక్ సమక్షంలో భారీగా చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ముదిరెడ్డి వీరారెడ్డి, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కౌన్సిలర్ బిక్షం పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో రెడ్యానాయక్

రేపటినుంచి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న గంగావత్ లక్ష్మణ్‌నాయక్

గార్ల: మండలంలో ఈనెల 26 నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడారు. 26 వ తేదీన మండలం లోని బాలాజీతండా, సేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్నబంజర పంచాయతీల్లో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా నవంబర్ 1వ తేదీన ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలం నుంచి 10వేల మందికి పైగా తరలిరావాలని ఆయన సూచించారు. సమావేశంలో రైతుబంధు మండల అధ్యక్షులు పి రాధాకృష్ణ, ఎం భాస్కర్‌రావు, ఉత్తరయ్య, వీరారెడ్డి, కొండల్‌రావు, బన్సీలాల్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పండి

గూడూరు: ఎన్నికల ముందు ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నం చేసిన బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని గాజులగట్టులో మంగళవారం పల్లెపల్లెకు బీజేపీ, ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. ప్రజలు కేసీఆర్ బూటకపు మాటలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో దేశాన్ని అభివృద్ధి చేస్తున్న బీజేపీ ప్రభుత్వంలా, తెలంగాణలో బీజేపీకి అధికారం కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా సురేష్, రేవంత్, అజయ్, కిశోర్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

బీఆర్ఎస్ గెలుపునకు కృషి

బయ్యారం: రాబోయే ఎన్నికల్లో ఇల్లందు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియను గెలిపించేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ మంగళవారం తెలిపాడు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ఐలయ్య, సత్తిరెడ్డి, లక్ష్మణ్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

అశోక చక్రవర్తికి ఘన నివాళి

మహబూబాబాద్ అర్బన్: సామ్రాట్ అశోక ధర్మ చక్రపరివర్తన దినోత్సవ సందర్భంగా మాలమహానాడు ఆధ్వర్యంలో మంగళవారం సామ్రాట్ అశోకుని చిత్రపటానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్, ఎక్సైజ్ సీఐ పోశెట్టి లక్ష్మణ్ రావు, జయపాల్, శ్రీనివాస్, సాత్విక్, రాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సాయినాథుడి సమాధి వేడుకలు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని శ్రీసాయి మందిరంలో కొలువై ఉన్న షిర్డీ సాయినాథుడి సమాధి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు ముడుంబై మంగాచార్యులు, సహ అర్చకులు రామానుజాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వందనం కమల్, కార్యదర్శి యిమ్మడి చంద్రప్రకాశ్, కోశాధికారి బొడ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

బియ్యం అందజేత

దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పత్తిముత్తి లింగయ్య కుటుంబ సభ్యులకు కుమ్మరికుంట్ల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు దుండి వెంకటేశ్వర్లు మంగళవారం క్వింటా బియ్యం అందజేశాడు.

దేవ పూజ అగ్నిహోత్రం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరం ఆవరణలో లోక కళ్యాణార్థం దేవ పూజ, అగ్నిహోత్రం పూజా కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దసరా పండగను పురస్కరించుకుని ఆర్యసమాజ్ అధ్యక్షుడు నారాయణ ప్రకాష్ లోయ ఆధ్వర్యంలో యజ్ఞ బ్రహ్మగా డాక్టర్ సవిత ఆర్య దేవ పూజ, అగ్నిహోత్రం పూజలు జరిపి ఓం పతాకావిష్కరణ చేశారు. వేదమంత్రాల మధ్య భక్తులు యజ్ఞంలో విశేష ఆహుతులు సమర్పించారు.

దుర్గాదేవికి ఘనంగా పూజలు



గూడూరు: చండీయాగంలో పాల్గొన్న దంపతులు



కేసముద్రం: దుర్గామాత ఊరేగింపు



బయ్యారం: పూజలో పాల్గొన్న భక్తులు



నెల్లికుదురులో దుర్గాదేవి ఊరేగింపు

అమ్మవారి ప్రాంగణం ఎదుట మంగళవారం నిర్వాహకులు చండీయాగం నిర్వహించారు. దుర్గాదేవికి 9రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వాడవాడలా దుర్గాదేవి విగ్రహాలను బ్యాండు మేళాలలతో ఊరేగించి నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గార్ల: చండీయాగం నిర్వహిస్తున్న మాలాధారులు

జాతీయ పతాకం ఆవిష్కరణ



జాతీయజెండాకు వందనం చేస్తున్న సర్పంచ్, తదితరులు

గార్ల: జాతీయతా భావాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటూ, మతసామరస్యానికి ప్రతీకగా దసరా పండుగ రోజు సోమవారం గార్లలోని మసీదు సెంటర్‌లో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం దసరా రోజు నెలవంక గల జెండా ఎగురవేసేవాడని, నాటి నుంచి ప్రతీ ఏటా దసరా పండుగ రోజున గార్ల మసీదు సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా విజయదశమి రోజు జాతీయజెండాను ఆవిష్కరించడం గార్లలో 71 ఏళ్లుగా కొనసాగుతుంది. దసరా రోజు సర్పంచ్ జాతీయ పతాకాన్ని పురవీధుల్లో ఊరేగిస్తూ, స్థానిక గాంధీపార్క్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మసీదు సెంటర్‌లోని గద్దెపై జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి మహేశ్వరరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనుగౌడ్, పంచాయతీ కార్యదర్శి కర్రు కుమారస్వామి, భూక్యా నాగేశ్వరరావు, అరుణ్‌గౌడ్, యాకూబ్ పాషా, సూత్రపు రాజుయాదవ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కేసముద్రం: ఓ ఇంట్లో బీరువా పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు నగదు రూ.50వేలు అపహరించిన సంఘటన మండలంలోని అమీనాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కళ్లెం పుల్లయ్య కుటుంబ సభ్యులంతా కలసి, సద్దుల బతుమకమ్మ పండుగ వేడుకలకు చెరువు వద్దకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువా తాళం పగులగొట్టి అందులో ఉన్న నగదు రూ.50వేలు దొంగిలించి, యథావిధిగా తలుపులు పెట్టి పరారయ్యారు. మంగళవారం డబ్బులు అవసరం ఉండటంతో బీరువా తెరిచి చూడగా డబ్బులు అపహరించిన విషయాన్ని గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కొలిమికొట్టం బజారులో..

గార్ల: తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం గార్లలోని కొలిమికొట్టం బజారులో చోటుచేసుకుంది. బాధిత మహిళ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్లలోని కొలిమికొట్టం బజారుకు చెందిన వీరాపురం కుమారి ఉదయం ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగులగొట్టి 2తులాల బంగారం, 15తులాల వెండి వస్తువులు, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కుమారి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కుమ్మరికుంట్ల గ్రామంలో..

దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో పత్తి చుక్కమ్మ బతుకమ్మ పండగకు మహబూబాబాద్‌లో నివాసం ఉంటున్న తన చిన్న కూమారుడి ఇంటికి వెళ్లింది. తిరిగి 23న దసరాకు ఇంటికి వచ్చింది. ఇంటి తాళం పగలగొట్టి ఉండడం గమనించిన చుక్కమ్మ ఇంటిలోకి వెళ్లి చూడగా, ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. సుమారు రూ.12వేల విలువ చేసే సామగ్రి చోరికి గురి కాగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. నలుగురికి గాయాలు



తొర్రూరు రూరల్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటన మంగళవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులో బాలమైసమ్మ గుడి సమీపంలో భార్య, పిల్లలతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దొనికెన కిరణ్‌ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. కిరణ్‌తో పాటు అతని భార్య స్వాతి, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. వారిని స్థానికులు తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మద్యం సేవించిన కారు డ్రైవర్ అతివేగంతో బైక్‌ను ఢీకొట్టాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడ్డ వారి స్వస్థలం దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంగా గుర్తించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

బెల్లం, పటిక స్వాధీనం

నెల్లికుదురు: అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పటిక పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గుంటూరుకు చెందిన కొండ అవినాష్ జల్సాలకు అలవాటు పడి అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈక్రమంలో చిత్తూరు నుంచి 30 క్వింటాళ్ల బెల్లం, 2క్వింటాళ్ల పటిక, జిల్లాలో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని కాచికల్ క్రాస్ బస్‌స్టాండ్ సమీపంలో తనిఖీ నిర్వహించగా పట్టుబడినట్లు పేర్కొన్నాడు. రూ.3.20లక్షల విలువ చేసే బెల్లం పటిక బెల్లం సీజ్ చేసి అవినాష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

గడ్డివాముల దగ్ధం

గార్ల: మండలంలోని డాక్యాతండాకు చెందిన ఏడుగురు రైతులకు చెందిన వరిగడ్డివాములు ప్రమాదవశాత్తు కాలి బూడిదయ్యాయి. డాక్యాతండాకు చెందిన భూక్యా ధన్‌సింగ్, పూల్‌సింగ్, బుచ్చా, భీముడు, హచ్చా, బుచ్చా, వశ్యాలకు చెందిన రూ.లక్ష విలువ చేసే ఏడు గడ్డివాములు కాలిపోయాయి. ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సర్పంచ్ భూక్యా భారతి డిమాండ్ చేశారు.

చర్చి గుడిసె దగ్ధం

గూడూరు: మండలంలోని బొల్లెపల్లి శివారు బతుకమ్మ ఘాట్ సమీపంలోని చర్చి గుడిసెను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు పాస్టర్ యాంద్రపల్లి దీపక్ మంగళవారం తెలిపాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తా..



తొర్రూరు రూరల్: ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని వెలికట్టలో మంగళవారం రాదారపు యాకయ్య మృతి చెందగా మంత్రి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ధీకొండ సాయిలు కుమార్తెను పరామర్శించారు. మంత్రి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులని, ఏ ఒక్కరికి కష్టం వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తలు అకాలంగా మరణిస్తే పార్టీ బీమా వర్తించేలా కృషి చేస్తానన్నారు. పరామర్శలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, దేవేందర్‌రావు పాల్గొన్నారు.